క్లుప్తంగా

రైతులను ఆదుకోవాలి



తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వరిధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చి ఇబ్బందులకు గురవుతున్నారు. ఆదివారం రైస్ మిల్లు వద్ద ధాన్యపు బస్తాలతో మిల్లు ఎదుట వరుసక్రమంలో వాహనాలతో ఉన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల యజమానులు తరుగు పేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పరిస్థితులను గమనించి తమను ఆదుకోవాలని రైతులు కోరారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



తాడూరు: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ జూనియర్ నాయకులు యార కృష్ణయ్య సతీమని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందారు. ఆరోగ్యంగా తన ఇంటికి చేరుకున్న ఆమెను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదివారం వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, గౌరికుమార్, రమేష్, బాలవెంకటయ్య పాల్గొన్నారు.

'అండగా ఉంటాం'..

వంగూరు: మండలంలోని వెంకటాపూర్‌కి చెందిన కటికర్ల కృష్ణమ్మ(45) శనివారం పిడుగుపాటుకు గురై మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

వంశీకృష్ణ పరామర్శ...
పిడుగుపాటుకు గురై మృతిచెందిన కృష్ణమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. జరిగిన ఘటన వివరాలను తెలుసుకున్నారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చారకొండ: మండలంలోని జూపల్లిలో ఇటీవల అనారోగ్యంతో అంకిల్ల చంద్రయ్య మృతిచెందాడు. దీంతో మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి బాలస్వామి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన అర్కంటి బాల్‌లింగం 50 కిలోల బియ్యం అందించారు. వారి వెంట నాయకులు కృష్ణయ్య, సోను, జంగయ్య, గెల్వయ్య, దయా, ఈదమయ్య తదితరులు ఉన్నారు.

దేవులతండాలో..

అచ్చంపేట రూరల్: మండలంలోని మన్నెవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దేవులతండాలో ఈదురుగాలులకు కిషన్‌నాయక్ ఇంటి పైకప్పు రేకులు కిందపడ్డాయి. విషయం తెలుసుకున్న బీఎస్పీ అచ్చంపేట ఇన్‌చార్జ్ వెంకటస్వామి ఆ కుటుంబానికి ఆదివారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

లింగాల: మండల పరిధిలోని దారారానికి చెందిన బోయ తుల్చా బాలకృష్ణ అనే వ్యక్తి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ బాధిత కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి రూ.5 వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు. పార్టీ తరపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

వెల్దండ: మండల పరిధిలోని రాఘయపల్లిలో ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వేర్వేరుగా వచ్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ కార్యకర్తలు మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు భూపతిరెడ్డి, రేవతి, అంజినాయక్, పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



'ఉపాధి'తో ఉపయోగమేమి?

- పని దినాల సంఖ్య చూపుకోవడానికే ప్రాధాన్యత
- గ్రామసభలు పెట్టకుండానే ఇష్టారీతిన తీర్మానాలు
- చెరువులో కందకాలు తీసి అక్కడే వేస్తున్న ఒండ్రు
- రైతులకు ప్రయోజనం చేకూరని పనులు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం



వీరంరాజ్‌పల్లి చెరువులో అక్కడే కట్టగా పోసిన ఒండ్రు మట్టి

బల్మూర్: జాతీయ ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనులు కంటి తుడుపు చర్యగా ప్రయోజనం లేకుండా ఉంటున్నాయి. ఈ పనుల్లో కేవలం కూలీల పనిదినాల సంఖ్య చూపుకోవడమే తప్పా.. వాటితో ఎలాంటి ఉపయోగం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో రెండు నెలలుగా చెరువులో పూడిక తీత, ముళ్లచెట్ల తొలగింపు, రైతుల పొలాల్లో ల్యాండ్ లేవలింగ్, ఫీడర్ చానళ్లలో పేరుకుపోయిన మట్టి తొలగింపు, వంటి పనులు చేపడుతున్నా.. ఎక్కడ కూడా పారదర్శకత పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పర్యవేక్షణ లోపంతోనే..
మండలంలో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. అవి అవసరమైనవా.. కాదా వాటితో చేకూరే ప్రయోజనంపై అధికారులు గ్రామసభల్లో తీర్మానాలు చేసిన సమయంలో ఆలోచించడంలేదు. వంతుకు గంతేసినట్లుగా పనులు చేయిస్తున్నారని, క్షేత్ర స్థాయి పరిశీలన లేకపోవడంతో చేసే పనులు తూతూమంత్రంగా ఉంటున్నాయని రైతులు విమర్శిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిలో చేసే పనులు పూర్తిస్థాయిలో చేయకుండానే మధ్యలో వదిలి మరో పని ప్రారంభిస్తున్నారు., దీంతో తిరిగి మధ్యలో నిలిచిన పని ప్రారంభించాలంటే సాంకేతిక పరంగా ఇబ్బందులు తప్పవని తెలిసినా సిబ్బంది పట్టించుకోవడం లేదు.

చెరువుల్లోనే ఒండ్రు మట్టి కట్టలు..
కూలీలతో చెరువుల్లో తీసిన ఒండ్రుమట్టి రైతుల పొలాలకు తీసుకెళ్లాలి. లేదా చెరువు కట్టపై వేయాల్సి ఉంటుంది. అదేమి పట్టించుకోకుండా చెరువుల్లోనే కట్టలుగాపోయడంతో వర్షం పడితే తిరిగి అందులోనే కరిగి పోతుందని రైతులు వాపోతున్నారు. మండలంలోని వీరంరాజ్‌పల్లి చెరువులో తీసిన ఒండ్రును చెరువు కట్టపై వేయకుండా చెరువులోనే తీసిన గుంతల పక్కనే కట్టలుగా పోశారు. ఇదే చెరువుకట్టపై ముళ్లచెట్లను పూర్తిగా తొలగించకుండా మధ్యలోనే ఆపేశారని రైతులు విమర్శిస్తున్నారు.



చెరువు కట్టపై సగం తొలగించి మిగతావి తొలగించకుండా వదిలేసిన ముళ్ల చెట్లు

ఉపయోగం లేదు...



చెరువులో తీసిన ఒండ్రును రైతుల పొలాలకు ప్రభుత్వమే ట్రాక్టర్లతో కొట్టించాలి. కాని రైతులే ట్రాక్టర్ చార్జీలు భరించాలని చెప్పడంతో ఎవరూ ముందుకు రావడం లేదు. తీసిన ఒండ్రును చెరువులోనే పోయడంతో వర్షానికి కరిగిపోనుంది. పని చేసినా గిట్టుబాటు కూలి రావడం లేదు. ఉపయోగం లేని పనులు చేపడుతున్నారు.

– మల్లయ్య, ఉపాధి కూలి, వీరంరాజ్‌పల్లి

చర్యలు తీసుకుంటాం..

చెరువులో తీసిన ఒండ్రుమట్టి రైతులు తీసుకెళ్లకుంటే కట్టపై వేయించాలి. అలా చేయని పనులను పరిశీలించి చర్యలు తీసుకుంటా. గ్రామాల్లో పంచాయతీల వారు సహకరించకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మండలంలో కొనసాగుతున్న పనులు పారదర్శకంగా చేయిస్తాం. లోపాలు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

– సువర్ణ, ఈజీఎస్, ఏపీఓ బల్మూర్

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కొల్లాపూర్: పట్టణంలో గుండెపోటుకు గురై మృతిచెందిన మాజీ ఎంపీటీసీ బుసనమోని పాండు కుటుంబాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. పాండు మృతదేహానికి పూలమాలలు వేశారు. ఆయన కుటుంబికులకు సానుభూతిని తెలియజేశారు. పాండు కుటుంబానికి అండగా ఉంటానన్నారు. బీఆర్‌ఎస్ మంచి నాయకుడిని కోల్పోయిందని అన్నారు. తెలుగు, గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, జాఫర్, జంబులయ్య, పరశురామ్‌గౌడ్ తదితరులున్నారు.

పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జ్
పాండు కుటుంబాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. పాండు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పూరి సుధాకర్, గోపాలకృష్ణనాయుడు వెంట ఉన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగిస్తాం..



కొల్లాపూర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న రంగినేని



తాడూరులో నివాళి అర్పిస్తున్న బాలగౌడ్

కొల్లాపూర్: రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగిస్తామని ఇందిరాగాంధీ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు అన్నారు. ఆదివారం కొల్లాపూర్‌లోని శ్రీవాణి విద్యానిలయంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలువురు పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాముయాదవ్, పరశురాంనాయుడు, కాంతారావు, వెంకటస్వామి, మెయిదీనవాజ్, న్యాయవాది మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

తాడూరు: మాజీ ప్రధానమంత్రి వర్ధంతిని మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాలగౌడ్ పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి దేశంలోని యువతకు పరిజ్ఞానంలో పరిచయం చేసినటువంటి మేధావి రాజీవ్‌గాంధీ మేధా శక్తితో దేశాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేశాడన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. పార్లమెంట్ సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ మద్దెలచంటి పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి చేసేందుకు ఆయన అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని అమలు చేసి గ్రామాలు అభివృద్ధి వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అన్నారు. మోతిలాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, జోగయ్య, మధుసూదన్‌రెడ్డి, శేఖర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఓ బాంక్వెట్ హాలులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బల్మూర్ 2000–01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, కుమారస్వామి, ఉమామహేశ్వర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పార్వతమ్మ, మంజుల, శ్రీలత, రజిత, స్వప్న, హైమావతి, బాలస్వామి, బాలరాజు, విజయ్‌కుమార్, కన్నయ్య, సైదులు, శ్రీను, గంగాధర్, భాస్కర్, సుదర్శన్, రాములు, నాగరాజు, రాఘవేందర్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

అన్ని రంగాల్లో ఎదగాలి

నాగర్‌కర్నూల్ రూరల్: ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా బలపడాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకు ఒకతాటిపైకి రావాలని ముదిరాజుల సంఘం నాయకులు తుమ్మల అల్లోజి పిలుపునిచ్చారు. ఆదివారం వారు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న 4 నియోజకవర్గాల్లో అత్యధికంగా మత్స్యకారులు, మత్స్యకార సహకార సంఘాల నాయకులు సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. హరికృష్ణ, ఈశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడాలి

తెలకపల్లి: ముదిరాజ్ శావుకుల సంఘం అభివృద్ధికి అందరూ పాటు పడాలని నూతన అధ్యక్షుడు సురభి ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దపల్లిలో ముదిరాజ్ శావుకుల కుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్: మండల పరిధిలోని మంతటికి చెందిన గార్ల చెరువు శికం భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటున్న గంధం రమణపై చర్యలు తీసుకోవాలని శికం భూమిని కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి అశోక్ రెవెన్యూ అధికారులను కోరారు. చెరువు అంచునే భూమిని కొని ఆయన పేరుపై పట్టా ఉన్నదాని కంటే ఎక్కువ సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. శికం భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరారు. సత్యనారాయణ, శ్రీను, తిరుపతయ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకారం

కల్వకుర్తి రూరల్: నియోజకవర్గంలోని పేద ఐక్యత ఫౌండేషన్ అండగా నిలుస్తుందని, గ్రామాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కుర్మిద్దలో పర్యటించారు.

ట్రాక్టర్, బైక్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

వెల్దండ: మండల కేంద్రంలో శనివారం రాత్రి ట్రాక్టర్ వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న రవీంద్రనాథ్‌ఠాగూర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండకు చెందిన రవీంద్రనాథ్ ఠాగూర్ వెల్దండలోని యెన్నెమ్స్ ఆస్పత్రిలో రెండు నెలలుగా ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం వ్యక్తిగత పని మీద బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి రాత్రి వెల్దండకు వస్తున్నాడు. బండోనిపల్లికి చెందిన చిరంజీవి ట్రాక్టర్‌తో వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న బైక్ ఎదురెదురుగా ఢీకొన్నారు. ప్రమాదంలో బైక్‌పై ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తల్లి శంకరమ్మ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ చిరంజీవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

అచ్చంపేట రూరల్: అతివేగంగా కారు నడుపుతూ బైక్‌ను ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు క్షతగాత్రులవ్వడానికి కారణమైన కారు డ్రైవర్‌పై ఆదివారం అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... ఈ నెల 18న చందాపూర్ సమీపంలో శ్రీశైలం – హైదరాబాద్ రహదారిపై గోపాల్ అనే వ్యక్తి తన మరదలుతో కలిసి బైక్‌పై అచ్చంపేట వైపు వెళ్తున్నాడు. హైదరాబాద్ నుంచి వేగంగా కారు వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఇద్దరు హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గోపాల్ భార్య చిట్టి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలియజేశారు.

టైర్ పేలి వ్యక్తికి తీవ్రగాయం



బిజినేపల్లి: మండల కేంద్రం నుంచి వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక టైర్ పేలి ఒక వ్యక్తి కాలుకు తీవ్ర గాయమైంది. ఆదివారం మధ్యాహ్నం బిజినేపల్లి, పాలెం గ్రామాల మధ్య ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు వెనుకాల టైర్ ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పేలి పగిలిపోయింది. ఈ సమయంలో వెనకాల టైర్ భాగంలో కుర్చున్న ఒక వ్యక్తి ఆ శబ్దం, గాలి ఒత్తిడితో కాలికి తగిలింది. దీంతో అతనికి తీవ్ర గాయమైంది. బస్సు అక్కడికక్కడే నిలుపగా, తోటి ప్రయాణికులు ఆ వ్యక్తిని 108 వాహనంలో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

మాలమహానాడు మండల అధ్యక్షుడిగా విష్ణు

వంగూరు: మాలమహానాడు మండల అధ్యక్షుడిగా తిప్పారెడ్డిపల్లికి చెందిన దొడ్డి విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా జగన్ ఎంపికయ్యారు. ఆదివారం జరిగిన మండల స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎన్నిక పూర్తయింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు రవి, జిల్లా కన్వీనర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



రోజూ ధ్యానం చేస్తే వ్యాధులు దూరం

పెద్దకొత్తపల్లి: ప్రతి రోజూ క్రమం తప్పకుండా ధ్యానం చేస్తే వ్యాధులను దూరం చేసుకోవచ్చని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి అన్నారు. నిత్య జీవితంలో ఒత్తిడి నుంచి బయటపడేందుకు ధ్యానం ఉపయోగపడుతుందన్నారు. ఆదివారం కల్వకోల్, చెన్నపురావుపల్లి, సాతాపూరు, జొన్నలబొగుడ, మాచారం గ్రామాల్లో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. శ్వాస మీద ధ్యాస అనే ధ్యానం ద్వారా విశ్వశక్తిని తీసుకోవచ్చన్నారు. విశ్వశక్తి నాడిమండల వ్యవస్థను శుద్ధి చేస్తుందని, తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఎలాంటి వ్యాధులైన తగ్గుతాయన్నారు. ధ్యానం ద్వారా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలంతా కలిసి సామూహికంగా ధ్యానం చేయడంతో శక్తిని పొందవచ్చునని సూచించారు. భవిష్యత్‌లో వ్యాధులు రాకుండా ధ్యానం ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ధ్యాన ప్రచార కార్యకర్త బాలకృష్ణారెడ్డి, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సుభాష్, లక్ష్మి, సరస్వతి, ఆంజనేయులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న బాలకృష్ణారెడ్డి

గోశాలలు రైతులకు అండగా ఉండాలి

వెల్దండ: గోశాలల నిర్వాహకులు గోవులను రక్షించడం అభినందనీయమని, గోశాలల ద్వారా రైతులకు అండగా ఉండాలని జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి పేర్కొన్నారు. మండల పరిధిలోని కుర్రెవానిపల్లిలో గురునాయక్ గోసేవ ఆశ్రమాన్ని తారాసింగ్ అనే వ్యక్తి ఏర్పాటు చేశారు. గోశాల నిర్వాహకులు రైతులకు పశువులను అందించడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల రైతులకు 45 కోడెలు దాదాపుగా రూ.30 లక్షల విలువ చేసే వాటిని ఆదివారం అందజేశారు. రైతులకు లబ్ధి చేకూర్చడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో గోవులను పూజిస్తే సుఖశాంతులు వర్ధిల్లుతాయని అన్నారు. ప్రభుత్వం మండలానికి ఒక గోశాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, రామస్వామి, మోహన్‌రెడ్డి ఉన్నారు.



రైతులకు ఎద్దులను పంపిణీ చేస్తున్న ఆచారి

వర్గీకరణ సాధనకు రాజీలేని పోరాటం



సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణ సాధనకు రాజీలేని పోరాటాలు చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివమాదిగ అన్నారు. ఆదివారం కొల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ మండల సమావేశం నిర్వహించారు. సమావేశానికి కోళ్ల శివమాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 29 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధనకు పోరాడుతున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించాలన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ అమలు చేయాలని కోరారు. రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా మాదిగలు ఎదగాలని కాంక్షించారు. సమావేశంలో నాయకులు సంపంగి మద్దిలేటి, మంద నర్సింహ, బచ్చలకూర లక్ష్మణ్, పరమేష్ తదితరులున్నారు.

అడ్‌హక్ కమిటీ ఎన్నిక
సమావేశంలో కొల్లాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా వెంకటేష్ మాదిగ, కో కన్వీనర్లుగా బి.విజయ్ కుమార్ మాదిగ, రమేష్ మాదిగ, రాముమాదిగ, ప్రవీణ్‌మాదిగలను ఎన్నుకున్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



ఊర్కొండ: తేమ ఆరేందుకు కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి రేవల్లి వద్ద రోడ్డుపై ఆరబెట్టుకున్న ధాన్యం ఆదివారం కురిసిన అకాల వర్షానికి పూర్తిగా తడిసిపోయింది.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా రమేష్ నియామకం

వెల్దండ: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా వెల్దండకు చెందిన ముదిగొండ రమేష్‌ను నియమిస్తూ.. మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్యగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, జోగయ్య, పుల్లయ్య, తిరుపతిరెడ్డి, ఎర్రశ్రీనుముదిరాజ్, శేఖర్ తదితరులు ఉన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

బొడ్రాయి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పూజలు



వెల్దండ మండలం కొట్రలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



దారారం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

వెల్దండ: మండల పరిధిలోని కొట్రలో నిర్వహిస్తున్న బొడ్రాయి ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్నారు. కొట్రలో మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా హోమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, భూపతిరెడ్డి, నాయకులు భాస్కర్‌రావు, జంగయ్యయాదవ్, గ్రామ పెద్దలు, పూజారులు తదితరులు ఉన్నారు.

అంబగిరిలో..
బల్మూర్: మండలంలోని అంబగిరిలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన, కోటమైసమ్మ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామంలో బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని సర్పంచ్ సుభద్ర తెలియజేశారు. గ్రామంలోని ప్రతిఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు
మండలంలోని బాణాలలో నూతనంగా నిర్మించిన ఆనందగిరి లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు ఆదివారం తెలియజేశారు. కార్యక్రమం త్రిదండి అహోబిల రామానుజ జియర్ స్వామి వారితో నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించాలని కోరారు.

ఘనంగా పూజలు
లింగాల: మండల పరిధిలోని దారారంలో దాతల సహకారంతో నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య వాస్తు పూజలు, నవగ్రహ సర్వతోభద్ర మండల పూజ, మూలమంత్ర యంత్ర జపాలు, అగ్నిప్రతిష్ఠ, హోమాలు నిర్వహించారు. ఆలయం ఆవరణ ఆంజనేయస్వామి నామస్మరణతో మారుమోగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సర్పంచ్ లావుడ్యా కవిత, శ్రీనునాయక్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు
ఆలయం ఆవరణలో సోమవారం ఉదయం నుంచి హోమాలు, విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనలు ఉంటాయని నిర్వాహకులు తెలియజేశారు. మహా నైవేద్యం, మహా మంగళహారతితో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలియజేశారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

కల్వకుర్తి రూరల్: భారత రాష్ట్ర సమితి నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి అనుచరులు ఆదివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి అనుచరులందరికి పంపిణీ చేశారు.